News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :177 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు... మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా.!



ఒకప్పుడు రాజకీయాల్లో ప్రజల మనసు గెలవాలంటే పాదయాత్రే ప్రధాన ఆయుధంగా ఉండేది. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల సమస్యలు తెలుసుకోవడం ద్వారా నాయకులు తమ రాజకీయ ప్రస్థానాన్ని బలోపేతం చేసుకునేవారు. కానీ కాలం మారుతోంది... రాజకీయ కమ్యూనికేషన్ కూడా మారుతోంది. ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటు న్నాయి. మరి నిజం గానే పాదయాత్రల యుగానికి

వివరాలు 2లో..



## ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ విధానమా?

### ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలి.. ఆ బాధ్యత రాహుల్ గాంధీపై ఉంది..

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ఇంజినీర్లను 'క్రిమినల్ వేస్ట్' అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కామెంట్స్‌పై ఈ లేఖ రాసినట్లు చెప్పుకొచ్చారు. ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని

వివరాలు 2లో..

## అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

- లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..
- మహాంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహాంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





### ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం

**బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి..**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్కవ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు. తొలి టీకా' అని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.

వివరాలు 2లో..

### ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం



**సికింద్రాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు**

**ఉజ్జయిని మహాంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు**

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్**

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహాంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ

వివరాలు 2లో..

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్



- గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి
- భూ అక్రమ లావాదేవీలపై త్వరలో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరుపుతామని వెల్లడి
- ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామన్న పొంగులేటి
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధుల కొరత ఉండదని హామీ

2




### ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ

వివరాలు 2లో..

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..

**దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు**
**జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు**
**పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం**
**ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ**
**ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం**



దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూ స్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3

వివరాలు 2లో..



2

### హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

- హైడ్రాకు సంఘీభావం తెలుపుతూ నగరంలో పలు సంక్షేమ సంఘాల ర్యాలీలు
- వరద కట్టడి, చెరువుల పరిరక్షణ చర్యలను స్వాగతించిన నగరవాసులు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి

## రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'?



- రాజకీయ ప్రవేశంపై నిర్ణయం తీసుకోనున్న కాక్రోచ్ జనతా పార్టీ
- ఆగస్టు 5న అభిజీత్ దీప్కే నివాసంలో కీలక కోర్ కమిటీ సమావేశం
- నీట్ పేపర్ లీక్ నిరసనల విజయంతో ఉద్యమ సంస్థపై పెరిగిన అంచనాలు
- ఉద్యమంగానే కొనసాగాలా లేక పార్టీ పెట్టాలా అనే దానిపై స్పష్టత
- సమావేశం తర్వాత మీడియాకు వివరాలు వెల్లడించనున్న అభిజీత్ దీప్కే

2

## పాదయాత్రల నుంచి పబ్లిక్ సర్వీస్ వరకు... మారుతున్న రాజకీయాల కొత్త ఫార్ములా.!

ఇప్పుడు జాబ్ మేళాలు, మెడికల్ క్యాంపులు, మహిళా సమావేశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ కావడం వంటి కొత్త పద్ధతులు రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మరి నిజంగానే పాదయాత్రల యుగానికి ప్రత్యామ్నాయం వచ్చిందా? తెలుగు రాష్ట్రాల్లో గత రెండు దశాబ్దాలుగా పాదయాత్రలు రాజకీయ విజయానికి కీలక వ్యూహంగా నిలిచాయి. 2003లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి చేపట్టిన పాదయాత్ర, ఆ తర్వాత చంద్రబాబు నాయుడు నిర్వహించిన "వస్తున్నా మీ కోసం", వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" వంటి కార్యక్రమాలు రాజకీయంగా పెద్ద మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడానికి ఇవి సమర్థమైన వేదికలుగా మారాయి.ఇప్పుడు ఎందుకు మారింది? అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియా విస్తరణతో నాయకుడు ఒక గ్రామంలో చేసిన కార్యక్రమం క్షణాల్లోనే లక్షల మందికి చేరుతోంది. దీంతో ప్రజలను కలవడానికి పాదయాత్ర ఒక్కటే మార్గం కాదనే భావన బలపడుతోంది. ఇక ప్రజల అంచనాల్లో కూడా మార్పు కనిపిస్తోంది. "ఎంత నడిచారు?" అనే ప్రశ్న కంటే "ఏం చేశారు?" అనే ప్రశ్నకు ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. ముఖ్యంగా యువత ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై నాయకుల చర్యలను గమనిస్తోంది. అందుకే రాజకీయ నాయకులు కూడా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో నిరంతర ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

**కొత్త రాజకీయ ఆయుధాలు**

ఇటీవలి కాలంలో మెగా జాబ్ మేళాలు, ఉచిత వైద్య శిబిరాలు, మహిళా సంఘాలతో సమావేశాలు, రైతు అవగాహన సదస్సులు, స్కిల్ ట్రైనింగ్ క్యాంపులు, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. ఇవి ఏ ఒక్క పార్టీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అమలు చేస్తున్న కార్యక్రమాలుగా మారుతున్నాయి.పెరుగుతున్న డిజిటల్ కమ్యూనికేషన్ అదే సమయంలో ప్రచార విధానంలో కూడా గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు పోస్టర్లు, భారీ బహిరంగ సభలు ప్రధాన ప్రచార సాధనాలైతే, ఇప్పుడు రీల్స్, షార్ట్ వీడియోలు, లైవ్ స్ట్రీమింగ్, డిజిటల్ కమ్యూనికేషన్ కీలక పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక స్థాయిలో చిన్న సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే రాజకీయ విజయాన్ని ఒక్క అంశంతోనే ముడిపెట్టలేమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. పార్టీ బలం, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, ఎన్నికల సమయంలో నెలకొనే రాజకీయ వాతావరణం వంటి అనేక అంశాలు కలిసి ఫలితాలను ప్రభావితం చేస్తాయి.

**భవిష్యత్ రాజకీయాలు!**

2029 ఎన్నికల్లో మరోసారి భారీ పాదయాత్రలే ప్రధాన అస్త్రంగా మారతాయా? లేక జాబ్ మేళాలు, సేవా కార్యక్రమాలు, డిజిటల్ కమ్యూనికేషన్, ప్రజలతో నిరంతర అనుబంధమే కొత్త రాజకీయ ఫార్ములాగా నిలుస్తుందా? దీనికి సమాధానం భవిష్యత్తులోనే తేలనుంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది... ప్రజలతో అనుసంధానమయ్యే పద్ధతులు మారుతున్నాయి... వాటికి అనుగుణంగా రాజకీయాలు కూడా కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి.

## అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంట లతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొం డా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపం చుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ విధానమా?

ఒకవైపు భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే.. అలాంటి వారిని 'క్రిమినల్ వేస్ట్' అని రేవంత్‌రెడ్డి అనడం తగదని అన్నారు. దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని అందిస్తున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. సీఎం చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని చెప్పుకొచ్చారు.

**ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలి..**

రాహుల్ గాంధీ ఈ అంశంలో మౌనంగా ఉండటమంటే రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను సమర్థించినట్లేనని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డితో వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. యువత రేపటి భారతదేశ నిర్మాతలు అనే విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని అన్నారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మకి, ఇందిరమ్మ ఎమర్జెన్సీ సమయంలో, యుపీఏ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుసునని ప్రస్తావించారు. యువత తలుచుకుంటే ఆ పార్టీ మెడలు ఎలా వంచుతారో రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ యువత ఓట్లు అడిగి వారిని మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్పష్టం చేశారు.

**ఆ బాధ్యత రాహుల్ గాంధీపై ఉంది..**

రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్‌పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికత, యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపైన మాట్లాడే అర్హత కోల్పోయారని విమర్శించారు. యువత గురించి రాహుల్ గాంధీ చెప్పే ఊకదంపుడు ప్రసంగాలకు భిన్నంగా రేవంత్‌రెడ్డి విద్యార్థులను, ఇంజినీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నారని ప్రస్తావించారు. దేశ ప్రగతికి పాటుపడుతున్న ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? అని ప్రశ్నించారు. తెలంగాణ యువత కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తున్న అడ్డమైన వ్యాఖ్యలను గమనిస్తోందని అన్నారు. రేవంత్‌రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులనే కాకుండా ఇంజినీరింగ్ టీచర్లను తప్పుగా మాట్లాడారని ధ్వజమెత్తారు. యువతపైన, విద్యార్థులపైన అడ్డగోలుగా నోరు పారేసుకోవడం రేవంత్‌రెడ్డికి అలవాటుగా మారిందని ఆగ్రహించారు. తెలంగాణ యువత ఆత్మగౌరవంపైన, ఆత్మవిశ్వాసంపైన రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడు తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం తరపున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత 'భూ భారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో విశిష్ట 'భూధార్' నంబర్‌ను కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు.కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం: మంత్రి సీతక్క

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్కవ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా' అని తెలిపారు.ఆదివారం హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి.. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మొదటి 6 నెలలు కేవలం ఈ పాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పాలపై ఉన్న అపోహలను తొలగిద్దామని తెలిపారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే ఆరోగ్య తెలంగాణకు పునాది అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి 'తల్లి పాలే తొలి టీకా' సందేశం తీసుకెళ్లాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యంపై సమాజమంతా బాధ్యత తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## దేశంలో రుతుపవనాల వింత పోకడ..

వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది. ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

### రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'?

లఆన్‌లైన్ వేదికగా యువతను సమీకరించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాజకీయాల్లోకి ప్రవేశించాలా, లేక ఉద్యమ సంస్థగానే కొనసాగాలా అనే అంశంపై ఆగస్టు 5న తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు, జెన్-జీ ఐకాన్‌గా గుర్తింపు పొందిన అభిజీత్ దీప్కే తన నివాసంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారని విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి. వివిధ రాష్ట్రాల్లోని మద్దతుదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అభిజీత్ దీప్కే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని పార్టీకి చెందిన ఒక ప్రతినిధి తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిర్వహించిన నిరసన విజయవంతం కావడం, దాని ఫలితంగా అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో ఈ ఉద్యమ సంస్థపై అంచనాలు భారీగా పెరిగాయి.

## హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

హైదరాబాద్ నగరంలో వరద నివారణ, చెరువుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా'కు ప్రజా మద్దతు వెల్లువెత్తింది. ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా, హైడ్రా పనితీరును ప్రశంసిస్తూ నగరంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాలు ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ, హైడ్రా కమిషనర్‌కు సంఘీభావం ప్రకటించాయి. అమీర్‌పేట, మధురానగర్, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో శ్రీనివాస నగర్ వెస్ట్, వెంగల్ రావు నగర్, మధుర నగర్ సహా పదుల సంఖ్యలో కాలనీ సంక్షేమ సంఘాలు ఈ ర్యాలీలలో పాల్గొన్నాయి. హైడ్రాపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ప్రభుత్వానికి తమ మద్దతును వీడియోల రూపంలో పంపించాయి. గత రెండేళ్లలో హైడ్రా సాధించిన విజయాలే ఈ మద్దతుకు కారణమని సంఘాల ప్రతినిధులు తెలిపారు. సుమారు 3325 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడటంతో పాటు, రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ఆస్తులను పరిరక్షించిందని వారు ప్రశంసించారు. రెండు విడతల్లో 20 చెరువులను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా తొలగించడాన్ని నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు 5 సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేట, పరిసర ప్రాంతాలు నీట మునిగేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో హైడ్రా రంగంలోకి దిగిందని స్థానికులు గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ వారం రోజుల్లోనే వరద సమస్యను పరిష్కరించిందని కొనియాడారు. కొంతమంది కబ్జాదారులు, వారికి సహకరించే నాయకులు తమ ఆటలు సాగకపోవడంతోనే సోషల్ మీడియాలో హైడ్రాపై బురద చల్లుతున్నారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రాను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలోనే ఈ కార్యక్రమాలు కొనసాగాలని నినాదాలు చేశారు. ఇటీవల, హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలంటూ తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, నేటి ప్రజా ర్యాలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

- డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు
- సామాజిక న్యాయం, మహిళా ప్రాధాన్యతతో మండల కమిటీల ఏర్పాటు
- పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు
- ఆగస్టు 15 లోగా కమిటీల ప్రక్రియ పూర్తి కావాలి



**అదిలాబాద్ జిల్లా సి.కె న్యూస్ ప్రతినిధి:**ఆదిలాబాద్ జిల్లా బోరాజ్ మండలంలో 'సంఘటన్ శ్రీజన్ అభయాన్' కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో భాగంగా మండల కమిటీ నియమాకల కోసం ఈరోజు జిల్లాలోని జైనథ్, బోరాజ్, బేలా,సాత్నాల మండలంలో పర్యటించిన డీసీసీ డా నరేష్ జాదవ్ గారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేపట్టిన 'సంఘటన్ శ్రీజన్ అభియాన్ ' కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ గారు ఆదిలాబాద్ జిల్లా లో విస్తృత పర్యటన చేపట్టారు. మాజీ ఎంపీ సోయం బాపూరావు గారు మరియు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి ఆయన బోరాజ్ మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల కమిటీల ఏర్పాటు మరియు పార్టీ బలోపేతంపై స్థానిక నాయకులకు డాక్టర్ నరేష్ జాదవ్ గారు దిశా నిర్దేశం చేశారు.

సమావేశంలో డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొనిపోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు.

ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 22 మంది సభ్యులు ఉండాలి. ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్రటరీలు) మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేలా ప్రతి మండలంలో 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' (జుఖుఖ )ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15 లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గు గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు , మాజీ డిసిసి అధ్యక్షుడు సాజీద్ ఖాన్ గారు , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారు , జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి గారు,ఆత్మ కమిటీ చైర్మన్ గీమ్మ సంతోష్ గారు జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్ గారు , గీమ్మ దీపక్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్యాల కరుణాకర్ గారు , అక్తర్ అలీ గారు , మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ గార్లు పాల్గొన్నారు.

అలాగే బోరాజ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు / రాంపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గారు , తర్ణం సర్పంచ్ అరవింద్ భోయర్ గారు , బాలాపూర్ సర్పంచ్ అచ్యుత్ గారు,బోరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టా అశోక్ గారు , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన,

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ఆగస్టు (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పట్టణానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మామ బచ్చుల గోపాల్ స్వామి, అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వారి స్వగృహానికి చేరుకుని, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బచ్చుల గోపాల్ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యాన్ని నింపారు, గోపాల్ స్వామి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.52 కోట్ల పెట్టుబడి మోసం ఛేదించిన పోలీసులు.

- ప్రధాన నిందితుడు అరెస్ట్.. 35 వాహనాలు, స్థిరాస్తులు గుర్తింపు.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.52 కోట్ల పెట్టుబడి మోసం కేసును జిల్లా పోలీసులు ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి, నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆదివారం ఈ వివరాలను వెల్లడించారు.

లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.134/2026 కేసులో భార్పాటి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు భద్రాచలం ఐటీసీ పేపర్‌బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పి, భాగస్వామ్యం కల్పిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల పెట్టుబడులు సేకరించినట్లు గుర్తించారు.

దర్యాప్తులో బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు రూపొందించి, లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీ ఇచ్చి మోసానికి పాల్పడినట్లు తేలిందని తెలిపారు. బీకే నాయుడు అండ్ కో., రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు.

సాంకేతిక ఆధారాలు, ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకొచ్చి విచారించినట్లు తెలిపారు.

విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 06 బస్సులు, ఒక వాటర్ ట్యాంకర్ లారీ, 03 ట్రాక్టర్లు, 02 వ్యవసాయ పరికరాలు, 07 కార్లు, 14 ద్విచక్ర వాహనాలు, 02 ట్రైలర్లతో కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన మూడు అంతస్తుల భవనం, ఒక ప్లాట్‌ను గుర్తించినట్లు తెలిపారు.

ఈ కేసులో బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని, మరిన్ని బాధితులను గుర్తించి నేరార్జిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.

అధిక లాభాలు, తక్కువ సమయంలో రెట్టింపు రాబడుల పేరుతో పెట్టుబడులు కోరే వ్యక్తులు, సంస్థలను గుడ్డిగా నమ్మవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం..

- జిల్లాలో 141 మంది బాలబాలికల సంరక్షణ..
- సిడబ్ల్యూసి ముందు హాజరుపర్చి బాలబాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగింత..
- 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 53 కేసులు నమోదు..
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**ఆదిలాబాద్ జిల్లా, సి కె న్యూస్ ప్రతినిధి**నెలరోజులుగా ఆదిలాబాద్ జిల్లాలో అన్ని శాఖల సమావేశం తో జరిగిన ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో 141 పిల్లలను రక్షించి, నిందితులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ , వివిధ శాఖల అధికారులతో జిల్లాలో బృందాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 141 మంది బాలబాలికలను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 53 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మానందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మాలల హక్కుల కోసం ఐక్య గర్జన



**ఉపవర్గీకరణపై మాలల పోరాట శంఖారావం**

**న్యాయం జరిగే వరకు ఉద్యమమే: మాల సంఘాలు**

**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఆగస్టు 03 2026:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల (టి ఈ ఏ ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన మాలల న్యాయ పోరాట సభ లో ఎస్సీ ఉపవర్గీకరణ, రోస్టర్ విధానం కారణంగా మాలలకు జరిగిన అన్యాయాలపై పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మాలల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యతతో ఉద్యమించి న్యాయం సాధించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. సభకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మాల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సభకు అధ్యక్షత వహించిన మంచాల నాగరాజు మాట్లాడుతూ మాలల ఐక్యతే మన బలం.. పోరాటమే మాలల హక్కుల సాధనకు మార్గం అని అన్నారు. కామేపల్లిలో ప్రారంభమైన ఈ ఉద్యమం ఒక్క ప్రాంతానికే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా మాల విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకోసం ప్రతి మాల కుటుంబం ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవి, మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ, ఎస్సీ ఉపవర్గీకరణ అమలు వల్ల మాలలకు విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు తగ్గాయని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ తమ మద్దతు ప్రకటించారు.

అలాగే గౌరవ సలహాదారులు సల్లాకుల శంకర్, శనగ వెంకటేశ్వర్లు, గోనె శ్రీకాంత్, కో-కన్వీనర్లు శెట్టి కమలాకర్, బూర్గుల కరుణాకర్, పంతగాని రాజశేఖర్ మాట్లాడుతూ, మాల సమాజ అభివృద్ధి కోసం విద్య, ఉద్యోగాలు, ఆర్థిక సాధికారత కీలకమని పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

టీమ్ కన్వీనర్ దాసరి రమేష్ మాట్లాడుతూ, ఎస్సీ ఉపవర్గీకరణ, రోస్టర్ విధానం కారణంగా మాలలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఎస్సీ గ్రూప్-3లోని మాల, మాల ఉపకులాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా మాలల న్యాయమైన డిమాండ్లపై పలు కీలక తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ ఉపవర్గీకరణను రద్దు చేసి, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఎంపిరికల్ డేటా ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే రోస్టర్ విధానం కారణంగా తగ్గిన ఉద్యోగ అవకాశాలను పునరుద్ధరించి, 20 రోస్టర్ పాయింట్లలో రెండు పాయింట్లు ఎస్సీ గ్రూప్-3కు కేటాయించాలని కోరారు.

అదేవిధంగా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్లోని హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచడం, అంబేద్కర్ అభయహస్తం పథకం కింద అర్హులైన ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించడం, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 18 శాతం వాటా కల్పించడం, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించడం, ఇల్లు లేని ఎస్సీ కుటుంబాలకు ఇంటి స్థలం, గృహ నిర్మాణ సహాయం అందించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక నగదు, ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు, ఉన్నత విద్యార్థులకు ఉచిత వసతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సభలో పాల్గొన్న నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ మాలల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సభ ముగింపులో మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేస్తూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా :నరేష్, ఎం యాకుబ్, అనిల్



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను అదివారం నిర్వహించడం జరుగినది. వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురనాధ్ పల్లి, చిత్తపురం, టేకులసోమారం గ్రామల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా,కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్మినేటి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరముల నవీన్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలు,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొంతం నవీన్,మండల ఉపాధ్యక్షులు ఓర్సు మనోజ్ పలుసం మచ్చగిరి మండల ప్రధాన కార్యదర్శి తోట సాయి,మధు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్
- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్

**సి కె న్యూస్ ప్రతినిధి**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో టేక్మాల్ మండలానికి మంజూరైన 7,55,500/- రూపాయల విలువగల 22 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సుధాకర్, మానికిషన్. మండల మాజీ అధ్యక్షులు, ఏఎంసీ జోగిపేట మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి యాద గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య, మైనారిటీ అధ్యక్షుడు షేక్ మజర్, టేక్మాల్ టౌన్ అధ్యక్షులు భక్తుల కిషోర్, నర్సింహా రెడ్డి, నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు సాయ గౌడ్, కుసంగి గ్రామ ఉపసర్పంచ్ సుబ్బా రావు, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సాయి శేషు గౌడ్, ప్రవీణ్, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.**ప్రగతి కాలేజ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం 02/ 08/ 2026 తేదీ రోజున స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్ లో ప్రగతి జూనియర్ కళాశాల ప్రథమ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఆత్మీయ సమ్మేళనానికి ప్రగతి విద్యాసంస్థల స్థాపకులు లెక్చరర్స్ వివిధ స్త్రతీశీబజూ చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఝింబశ్రీఘ వెంకన్న పబ్బు వెంకటరమణ గంధ మల్ల స్వామి రాజ్ పైల ప్రకాష్ వెంకటేష్ మల్లం వెంకటేష్ జగదీశ్వర్ నూతన గంటి వెంకటేష్వెల్లంకి శ్యాంసుందర్ సత్యనారాయణ గట్టు మరియు పబ్బు శ్రీలత పందిరి రమ పందిరి రజిత చిట్టెడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
నిర్వహణ కమిటీ19 93 బి95 పూర్వ విద్యార్థులు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం.

-ఏఐవైఎఫ్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబోయిన శివ సాయి, ఫణి ధర్, తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ వేముల నర్సయ్యను పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి నర్సయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నర్సయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్‌రావు, చింతకాని మాజీ మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, కోమట్లగూడెం సర్పంచ్ పరిచ్యుతరావు, నాగిలిగొండ మాజీ సర్పంచ్ చాట్ల సురేష్, మాజీ ఎంపీటీసీ చాట్ల భగవాన్, రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి...

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.** సిర్పంగి స్వామి
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు...
నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు

ఆదివారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో "జైల్ భరో" కార్యక్రమ విజయవంతం కోసం ముద్రించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుందన్నారు అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ




వాణిజ్యవాపొందాలు చేసుకుని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసే అవకాశాలున్నాయన్నారు భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరలు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,సిఐటియు హమాలి నాయకులు వడ్లకొండ శంకరయ్య, నాయకులు ఈర్ల రమేష్, రాములు,యాదగిరి, మారబోయిన సతీష్, ప్రశాంత్, వడ్డేమాన్ వెంకటయ్య, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో ఘనంగా శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని:మండలం నేరడ గ్రామంలో శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల కార్యక్రమంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి, కాటిరాల మహేష్, కేతిబోయిన పుల్లయ్య, మట్టా నరేష్, బండి నాగేష్, గన్నారపు అప్పారావు, పులిపాటి వెంకన్న, పగిళ్లపల్లి శంకర్, పగిళ్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ పుల్లాచారి, పులిపాటి ఉపేంద్ర, అన్నపురెడ్డి పుల్లయ్య, దెయ్యాల సాయి, పులిపాటి భద్రయ్య,పగిళ్లపల్లి రాములు,మట్టా విధిబాబు,కోట చిన్నబచ్చులు, కోట వీరయ్య షేక్ పఠాన్ సొందు షేక్ చిమ్మపూడి సొందు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ రైతు మిత్ర సంఘంలో అధిక ధరలకు యూరియా

**విక్రయిస్తున్నారంటూ రైతుల ఆరోపణలు**

**సి కె న్యూస్ కొల్చారం నర్సాపూర్:**మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గేట్ వద్ద ఉన్న మార్కండేయ రైతు మిత్ర సంఘంలో యూరియా ఎరువును ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారం రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తోందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రైతు శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, యూరియా బస్తాపై అధికారిక బిల్లులో ?266 మాత్రమే నమోదు చేసినప్పటికీ, వాస్తవంగా ఒక్కో బస్తాకు ?300 వసూలు చేసినట్లు ఆరోపించారు. అంటే ఒక్కో యూరియా బస్తాపై ?30కు పైగా అదనంగా రైతుల నుంచి వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిల్లులో ఒక ధరను నమోదు చేసి, చేతికి మరో ధరను తీసుకోవడం వల్ల రైతులు మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై రైతు శ్రీకాంత్ సంఘంలో ఉన్న బిక్షపతిని ప్రశ్నించగా, "నేను ఇలాగే తీసుకుంటాను... ఏం చేసుకుంటారో చేసుకోండి" అని సమాధానం ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు. బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి సమాధానం రావడం రైతులను మరింత ఆందోళనకు గురిచేసిందని తెలిపారు.

ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు ఎరువుల కోసం రైతు మిత్ర సంఘాలపై ఆధారపడుతున్నారు. ఈ సమయంలో అధిక




ధరలు వసూలు చేస్తే చిన్న, సన్నకారు రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయమైన ధరలకు ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొంతమంది నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రైతుల ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు పేర్కొంటున్నారు.

ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత తనిఖీ అధికారులు వెంటనే స్పందించి మార్కండేయ రైతు మిత్ర సంఘంలో జరుగుతున్న విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. బిల్లులో పేర్కొన్న ధరకు భిన్నంగా అధిక మొత్తాన్ని వసూలు చేసినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# గూడూరులో ఘనంగా గౌండ్ల సంఘం బోనాలు

**రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలతో ప్రత్యేక పూజలు..**
**భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన భక్తజనం**

**షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ ప్రతినిధి ,ఆగస్టు 02:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో గౌండ్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ కార్యక్రమాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

**బోనాలతో మహిళల ఊరేగింపు**

వేడుకల్లో భాగంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకుని బోనాలను తలపై మోసుకుంటూ గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జైజైధ్వానాలతో గూడూరు గ్రామం మార్మోగింది.

**భక్తి పారవశ్యంలో శివసత్తుల విన్యాసాలు**

బోనాల వేడుకల్లో శివసత్తులు కుమార్ గౌడ్,లక్ష్మమ్మ భక్తి పారవశ్యంలో శిగాలు ఊగుతూ చేసిన విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి దర్శనం కోసం గూడూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సుఖశాంతులు పాడిపంటల సమృద్ధి కోసం ప్రత్యేక అర్చనలు,

గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం సభ్యులు బోనాల వేడుకల్లో పెండ్లి యాదయ్య గౌడ్,లింగం గౌడ్,రవీందర్ గౌడ్,మహేందర్ గౌడ్,జయేందర్ గౌడ్, రాఘవేందర్ గౌడ్,రాఘవేంద్ర గౌడ్, శ్రీకాంత్ గౌడ్,అరవింద్ గౌడ్,రాజేష్ గౌడ్,ప్రసాద్ గౌడ్‌తో పాటు గౌండ్ల సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు,చిన్నారులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# పేదవారి కలల సాకారం.. ఇందిరమ్మ ఇంటికి స్లాబ్ వేసిన కాంగ్రెస్ నాయకులు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగిలిగొండ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నాగిలిగొండ గ్రామానికి చెందిన సంపసాల పిచ్చమ్మ నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పోసే కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.లి

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు శాశ్వత గృహాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని కొనియాడారు. ఈ పథకం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాధాకృష్ణమూర్తి, చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షుడు మద్దినేని లక్ష్మయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, పంది మురళీకృష్ణ, గడ్డం రామారావు, వార్డు సభ్యుడు ఆళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లా

- ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి
- నర్సప్పగూడలో వైభవంగా మహంకాలమ్మ బోనాల మహోత్సవం
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 2**
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మహంకాల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సిద్దయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, కర్ణప్ప,శంకరయ్య,మల్లేష్, బంటరం క్రిష్ణ,గోపాల్,యాదయ్య, మహేందర్,సాయిలు,క్రిష్ణ,శ్రీనివాస్ బాలప్ప, రాములు, రాజు,యాదగిరి,కురుమ కులస్థులు,తదితరులు పాల్గొన్నారు

# బుజరంపేట్‌లో ఆషాడ బోనాల ఉత్సవాలు వైభవంగా

**పోచమ్మ, ముత్యాలమ్మ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ -- భారీగా తరలివచ్చిన భక్తజనం**



సి కె న్యూస్ కొల్చారం నర్సాపురం: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలైన శ్రీ పోచమ్మ తల్లి మరియు శ్రీ ముత్యాలమ్మ తల్లి వారికి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ భక్తి పారవశ్యంతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలు, జైజైధ్వానాల మధ్య సాగిన ఈ ఊరేగింపు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడంతో గ్రామమంతా భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారి కటాక్షంతో గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఈ వేడుకలు నిదర్శనమని పేర్కొన్నారు.

ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్ మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,నాయికోటి లింగం,యాదగిరి, శ్రీకాంత్, శ్రీశైలం,మైపాల్, శేఖర్,మల్లేశం, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్ మహిళలు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తాగునీరు, ప్రసాదం తదితర ఏర్పాట్లు చేశారు.

బుజరంపేట్ గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలను చాటుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## బండోనిగుడలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభోత్సవం

- ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- సొంత నిధులతో మూడు హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు









షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 2 :నందిగామ మండలం బండోనిగుడలో గ్రామంలో రెండు మరియు తుక్యా నాయక్ తండాలో ఒకటి మొత్తం మూడు హై మాస్ట్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి నవీన్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన తన సొంత ఖర్చులతో మూడు హై మాస్ట్ లైట్లను ఇక్కడ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ విట్టల్,బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,ఉపసర్పంచ్ మెగవత్ రాము నాయక్,నర్సపగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,సాములయ్య, బండి మల్లేష్,జంగిలి కుమార్,బంటారం మల్లేష్ గౌడ్,అశోక్,గుండాల శ్రీను,బండోనిగూడ వార్డు సభ్యులు జలగూడెం శ్రీశైలం,బాగోల కుమార్,పట్నం రత్నం,జలగూడెం మహేందర్ గ్రామస్తులు బండ నరసింహ, ఇంటెంక అనంతయ్య, కసేరం మల్లేష్, పట్నం బలరాజ్, జెట్టా ఆర్.కె,మేగావత్ రవి, జె. శ్రీనివాస్, అత్తిన బలరాజ్,బండ రవి, జెట్టా మహేందర్,బండ కుమార్, బండ మల్లేష్, బండ శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బుజరంపేట్‌లో ఆషాడ బోనాల ఉత్సవాలు వైభవంగా

- పోచమ్మ, ముత్యాలమ్మ దేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ -- భారీగా తరలివచ్చిన భక్తజనం



సి కె న్యూస్ కొల్చారం నర్సాపురం:
మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజరంపేట్ గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలైన శ్రీ పోచమ్మ తల్లి మరియు శ్రీ ముత్యాలమ్మ తల్లి వారికి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ భక్తి పారవశ్యంతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలు, జైజైధ్వానాల మధ్య సాగిన ఈ ఊరేగింపు గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఉత్సవాల్లో భాగస్వామ్యం కావడంతో గ్రామమంతా భక్తిమయ వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారి కటాక్షంతో గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణకు ఈ వేడుకలు నిదర్శనమని పేర్కొన్నారు.

ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్ మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు,నాయికోటి లింగం,యాదగిరి, శ్రీకాంత్, శ్రీశైలం,మైపాల్, శేఖర్,మల్లేశం, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్ మహిళలు, యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, భక్తులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు తాగునీరు, ప్రసాదం తదితర ఏర్పాట్లు చేశారు.

బుజరంపేట్ గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలను చాటుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి

- ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి
- నర్సప్పగూడలో వైభవంగా మహంకాలమ్మ బోనాల మహోత్సవం
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 2 :రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మహంకాల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సిద్ధయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, కర్ణప్ప,శంకరయ్య,మల్లేష్, బంటరం క్రిష్ణ,గోపాల్,యాదయ్య, మహేందర్,సాయిలు,క్రిష్ణ,శ్రీనివాస్ బాలప్ప, రాములు, రాజు,యాదగిరి,కురుమ కులస్థులు,తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలి,

- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు,
- పాడిపంటలు పుష్కలంగా పండాలి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి,
- గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా,
- గ్రామదేవతకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు,

షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ , ప్రతినిధి,ఆగస్టు 02:గ్రామదేవత అమ్మవారి కృపాకటాక్షాలతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని గూడూరు సర్పంచ్ ఉప్పల దయనం గుప్తా ఆకాంక్షించారు బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు

అమ్మవారి పండుగను పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని మంగళహారతులు డప్పు చప్పుళ్ల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ప్రత్యేక అభిషేకాలు పూజలు హారతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయం పరిసర ప్రాంతాలు భక్తుల సందడితో కళకళలాడాయి అమ్మవారి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది చిన్నారులు మహిళలు యువత వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి

వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ ఏడాది మంచి వర్షాలు కురవాలని భక్తులు ప్రత్యేకంగా అమ్మవారిని ప్రార్థించారు సమయానుకూలంగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు వాగులు జలకళను సంతరించుకోవాలని భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి నీటి కొరత లేకుండా ఉండాలని ఆకాంక్షించారు

అమ్మవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాల్లో పచ్చని పంటలు కళకళలాడాలి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించి వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలి ప్రతి ఇంటా సుఖసంతోషాలు ఆరోగ్యం ఐశ్వర్యం నెలకొనాలి అని భక్తులు కోరుకున్నారు.

### మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు గ్రామదేవతలను కొలవడం బోనాలు సమర్పించడం ద్వారా గ్రామానికి అమ్మవారి ఆశీస్సులు లభిస్తాయని ప్రజల విశ్వాసమని తెలిపారు

పండుగ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.

### అమ్మవారి ఆశీస్సులతో అన్నదాతకు అండగా నిలవాలి

రైతు బాగుంటేనే గ్రామం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొన్నారు అందుకే అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల కష్టాలు తొలగాలని పంటలు మంచి దిగుబడులు ఇవ్వాలని కోరుకున్నారు రైతుల కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం ఏర్పడి వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కే సిద్ది గౌడ్,వార్డు సభ్యులు మైలారం దేవేందర్,మల్లేష్,రాజు గౌడ్,గుండు సురేష్,బెస్త కృష్ణ,డీలర్ రాజు,సాకలి జంగయ్య,మంగళ శ్రీనివాస్, పి శ్రీకాంత్ గౌడ్,మున్నూరు కుమార్,గుండు శివరాజ్, కృష్ణ, మున్నూరు మహేందర్,మధుసూదన్ రెడ్డి,గుండు రవికాంత్,



## ప్రొద్దుటూరు గ్రామంలో ఘనంగా శ్రీ మారెమ్మ తల్లి శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుక ....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో కొలువైయున్న ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మారెమ్మ తల్లి గోవిందాపురం గ్రామంలో కొలువైయున్న శ్రీ ఎల్లమ్మ తల్లికి ఈ రోజు ఎంతో భక్తి పారవశ్యంతో ఉత్సాహంతో అంగరంగ వైభవంగా బోనాల కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు గ్రామ శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారి బృందం మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ బద్ధంగా బోనాలు తీసుకువచ్చి శ్రీ మారెమ్మ తల్లికి శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవార్లను పసుపు కుంకుమ పూలతో తో ఎంతో దీదీప్యమానంగా అలంకరించి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సారె బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించారు ఈ బోనాల కార్యక్రమం అనంతరం గ్రామ మహిళలందరూ ఎంతో ఉత్సాహం ఆనందంతో శ్రీ మారెమ్మ తల్లి ఆలయంలో సంప్రదాయ బద్ధంగా గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు దీంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరగడంతో గ్రామ ప్రజలందరు ఆనందం సంతోషంతో హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు

# ఆదివాసీ పోరాటలకు నిదర్శనం ఆగస్టు 09 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం-తుడుం దెబ్బ

**ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవాలని ఆదివాసీలకు పిలుపునిచ్చిన-తుడుం దెబ్బ,ఆదివాసీ ఉద్యోగ సంఘాల పిలుపు**



కొత్తగూడ ఆగస్టు 2 సికే న్యూస్ (ప్రతినిధి:దుర్గం మురళి ఉమ్మడి మండలాలు కొత్తగూడ గంగారం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రపంచ ఆదివాసి పోరాటాలకు నిదర్శనమని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ అన్నారు.

కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక కుమ్రం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు సమావేశం అయి ఉమ్మడి కొత్తగూడ మండలం లో ప్రతి ఆదివాసీ గూడెం లో ఆదివాసీ లు ఆగస్టు 06 తుడుం దెబ్బ ఆవిర్భావ దినోత్సవం,ఆగస్టు 09 ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని అనంతరం కొత్తగూడ మండల కేంద్రంలో భారీ స్థాయిలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం లో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి ప్రజలు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ని ఘనంగా జరుపుకుంటారు.స్థానిక ఆదివాసీల హక్కులను చట్టాలను పరిరక్షించడం వారి సంస్కృతి సంప్రదాయాలను కాపాడడం మరియు వారి సమస్యలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం

1982 జెనివా లో అటవీ వనరుల హక్కులకు సంబందించిన సమస్యల పై ఐక్య రాజ్య సమితి (ఖచీ) వర్కింగ్ గ్రూప్ ఆఫ్ ఇండి జీనియస్ పాపులేషన్స్ మొదటి సమావేశం ఆగస్టు 09 న జరిగింది.ఈ సమావేశం లో 140 దేశాల ప్రతి నిధులు పాల్గొన్నారు.చర్చల అనంతరం ఆదివాసుల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితి కమిటీ సభ్యులు కోరగా ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్యసమితి ఆమోదం తెలిపింది. ఈ కమిటీ 1992 నుండి 10 సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసులు సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994-2014 వరకు ఈ మధ్య కాలాన్ని ఆదివాసుల అభివృద్ధి కాలంగా పరిగణించింది.దీనిని గుర్తు చేసుకుంటూ 1994 డిసెంబర్ 23 న ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం ఆగస్టు 09 ని ఈ దినోత్సవం గా ప్రకటించింది.

ఈ దినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఆదివాసుల హక్కుల గురించి అవగాహన కల్పిస్తారు

ఆదివాసులకు అండగా నిలిచిన వారిని స్మరించుకుంటారు

ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన వీరులకు పూజలు చేసి జెండా ఎగురవేస్తారు

ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు,ఆదివాసీ దొర పటేళ్ళు,ప్రజలు మేధావులు,ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు, యువతీ యువకులు,పేసా కమిటీ సభ్యులు, ఐక్యత గ ప్రతి ఆదివాసీ గూడెం లో ఆదివాసీ జెండా ఎగురావేయాలి అని ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీల ఐక్యత కు చిహ్నం అని అన్నారు.

కార్యక్రమం లో పూనేం సందీప్ కుమార్ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండలం అధ్యక్షులు మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఆదివాసి ఉద్యోగులు చుంచ సారయ్య, వట్టం సాయిలు, ఏంపల్లి సమ్మయ్య,పెనక లక్ష్మయ్య, సువర్ణపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుల దినోత్సవం,

**ఉన్నవాడు లేని వారికి సహాయం చేసినప్పుడే, స్నేహానికి అర్థం,**



ఆగస్టు 02 (సీ కే న్యూస్) చేగుంట

ఫ్రెండ్షిప్ డే ఎప్పుడు

ఆగస్టు నెలలో మొదటి ఆదివారం లో వస్తుంది.

అంతర్జాతీయంగా కొన్ని దేశాలు ఫిబ్రవరి 14, జూలై 30 న కూడా జరుపుకుంటారు.

స్నేహం అనేది రక్త సంబంధం లేకుండా ఏర్పడే అతి గొప్ప బంధం. కష్టంలో తోడుగా నిలిచే, సంతోషాన్ని రెట్టింపు స్నేహం, గౌరవించడానికి

వాళ్లకు థాంక్యూ చెప్పడానికి ఈ రోజు,

యుఎన్ఓ లో కూడా జూలై 30 ని ఇంటర్నేషనల్ స్నేహితుల రోజు గా ప్రకటించింది. స్నేహం ద్వారా ప్రపంచ శాంతి అనేది లక్ష్యం.

ఫ్రెండ్షిప్ బ్యాండ్ - చేతికి రంగు రంగు దారాలు కడతాం

కార్డులు గిఫ్ట్ నువ్వు నా బెస్టీ అని చెప్పడం

కలిసి గడపడం- సినిమా, పార్టీ, లాంగ్ డ్రైవ్, పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం,

సోషల్ మీడియా పోస్ట్- ఫ్రెండ్స్ తో ఫోటోలు షేర్ చేయడం,

నిజమైన స్నేహం అంటే ఏమిటి,

అర్థం చేసుకోవడం మాట చెప్పకుండానే ఫీల్ అవ్వడం

సపోర్ట్ నువ్వు పడిపోతే లేపే చేయి స్నేహితుడై ఉండాలి,

నిజం చెప్పడం మంచి చెడు రెండూ చెప్పే ధైర్యం

స్వార్థం లేకపోవడం - ఏదైనా ఆశించకుండా ఉండడం అదే నిజమైన స్నేహం,

ప్రేమ, కుటుంబం తర్వాత జీవితాన్ని అందంగా మార్చేది స్నేహమే. బిజీ లైఫ్ లో కనీసం ఈ ఒక్క రోజైనా మీ బెస్టీకి కాల్ చేసి నువ్వు నాకు స్పెషల్ అని చెప్పండి, అప్పుడే స్నేహానికి అర్థం, స్నేహితులకు హ్యాపీ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు,

# నేను చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది - పువ్వాడ

**బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అభివృద్ధి పనులను కూల్చివేస్తారా? - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



సికే న్యూస్ ప్రతినిధి :ఖమ్మం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా, అనంతరం మంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిర్మించిన ప్రజా ఉపయోగకర నిర్మాణాలను కూల్చివేయాలనే ప్రయత్నం జరుగుతోందా అని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల ఆనవాళ్లను చెరిపివేయాలనే ప్రయత్నం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్నారని పువ్వాడ ఆరోపించారు. అయితే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన అభివృద్ధి చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మున్నేరు చెక్‌డ్యాం, సమీకృత జిల్లా కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఐటీ హబ్, గోళ్లపాడు ఛానల్, ఆధునిక బస్‌స్టాండ్‌తో పాటు అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇటువంటి అభివృద్ధి కట్టడాలను కూడా కూల్చివేస్తారా? అని పువ్వాడ ప్రశ్నించారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేశామని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గంలోని ఏ గ్రామంలో వంద శాతం రుణమాఫీ జరిగిందో ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, ఆ పాలన విలువ ఇప్పుడు ప్రజలకు మరింత స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బీఆర్ఎస్‌కు ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా దెబ్బతిని అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చెత్త సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసనలు వెదజల్లుతున్నాయని విమర్శించారు. రైతులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతుండగా, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలో తుమ్మల పాలనలో అవినీతి, అక్రమాలపై వార్తలు వెలువడుతున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం అధికార పార్టీ అసహనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదని, ప్రజలే అంతిమ నిర్ణేతలని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

# ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ హామీ పేరుతో నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం:

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అండ్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమలరాజు.**



సి కే న్యూస్ :మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామ వాసి గడ్డం వేణు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అ యువకుడికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు , ఎం.ఎల్.సి తాత మదు గార్ల తో కలిసి లింగాల కమలరాజు పరామర్శలి

అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎంఎల్సీ తాత మధు తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు వేణు ను ఆస్పత్రిలో పరామర్శించిన ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం మాట్లాడుతూ, నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని, మధిర ఎంఎల్ఏ మంత్రి బట్టి విక్రమార్క నియోజక వర్గంలో ఎక్కడ చూసిన పరిస్థితి దయనీయంగా తయారైనది అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు =జీజ కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బత్తుల మురళి, రాంప్రసాద్, సామినేని హరిప్రసాద్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్ గౌడ్, బంక మల్లయ్య, బండ్ల వాసు, నానబాల కిరణ్, ఎండీ కాసిం బాబు, భిక్షం, నాగార్జున, పోట్ల రామారావు, రఫీ, రంజిత్, రాజు, రవి, సుకుమార్, ప్రసాద్,వెంకట్రావు, సుబ్బారావు, సంతోష్, పవన్, ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు,

- మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయాన్ని కొనసాగించాలి,
- కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,



షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 02: గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు బోనాల పండుగ సందర్భంగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు ఈ సందర్భంగా

మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు మాట్లాడుతూ గ్రామదేవతలను కొలవడం బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు ప్రజలంతా సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు భక్తి ఐక్యత ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ కలిసి ఘనంగా నిర్వహించాలని సూచించారు

బోనాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తులతో సందడి నెలకొంది మహిళల బోనాల ఊరేగింపులు పోతురాజుల నృత్యాలు డప్పు చప్పుళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది యువత మహిళలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్లాపురం సర్పంచ్ నరసింహారెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెండ్లిమడుగు రాజు గౌడ్,గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, గుండు ఆంజనేయులు ముదిరాజ్,గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, గుండు సురేష్,గుండు రవికాంత్, పి లింగం గౌడ్, సుధాకర్ రెడ్డి, పి కుమార్ గౌడ్,మంగలి శ్రీనివాస్,మల్లాపూర్ వార్డ్ నెంబర్ జలంధర్ రెడ్డి,బ్యాగరి పోచయ్య దశరథ నాయక్

# పెబ్బేర్ లో నేటి లీడర్ మ్యూజిక్ ఆధ్వర్యంలో బోనాల పండుగ జాతరొచ్చారో సాంగ్ రిలీజ్...



పెబ్బేరు మున్సిపాలిటీ ఆగస్టు /2 (సి కే న్యూస్ )వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని నేటి లీడర్ మ్యూజిక్ ఛానల్ ఆధ్వర్యంలో రూపొందిన "బోనాల పండుగ జాతరోచ్చారో" జానపద గీతం పోస్టర్‌ను ఆదివారం సాయంత్రం ఘనంగా ఆవిష్కరించారు. ఇటీవల శ్రీ గంగమ్మ దేవాలయం మరియు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాల్లో చిన్నారుల నృత్యాలతో ఈ జానపద గీతం చిత్రీకరణను విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత, ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సాంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గీతాన్ని టీవీలో వీక్షించిన అతిథులు, కొరియోగ్రాఫర్ నవీన్, గేయ రచయిత, నిర్మాత బాలవర్ధన్, అలాగే సాంగ్ నిర్మాణంలో భాగమైన టీమ్ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద గేయాలను మరింత సృజనాత్మకంగా రూపొందిస్తూ, ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కళాకారుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని మంచి సృజనాత్మక కార్యక్రమాలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేమారెడ్డి,దయాకర్ రెడ్డి, బుజ్జి,అస్కని ఆనంద్,మేకల.కర్రెస్వామి, ఎల్లయ్య,రాములు యాదవ్, సర్వరెడ్డి, రణధీర్, గ్రామ పెద్దలు, భక్తులు, కళాకారులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నిన్న అనగ శనివారం ఉదయం1-8-2026న గోల్డ్ స్మిత్ షఫీ మట్టి వేయించడం జరిగింది షఫి వార్డ్ కౌన్సిలర్ నర్సింహకు చెప్పాగా ఆమట్టిని ఈరోజు 2-8-2026 అదివారం మధ్యాహ్నం సొంత ఖర్చులతో వార్డ్ లో



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈ రోజు 20 వ వార్డ్ లో కౌన్సిల్లర్ నర్సింహులు అద్వర్యం లో నల్లకుంట లో తాత్కాలిక రోడ్డు పనులు చేయడం జరిగిందిలి

వర్షాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని గుంతల మయంగా మారిన రోడ్ల పై నీరు నిలిచి వాహనదారులకు,పాదచారులకు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వార్డ్ ప్రజల కోరిక మేరకు ఈ ఇబ్బందులను గమనించి వార్డ్ కౌన్సిల్లర్ స్పందించి తన స్వంత ఖర్చుతో తాత్కాలిక ఉపశమనం కోసం నీళ్లు నిలబడిన గుంతలను పూడ్చడం తో పాటు డోజర్ తో రోడ్డును సరిచేయడం జరిగిందిలి

కౌన్సిల్లెర్ చేసిన ఈ పనికి వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో:- విలేకర్ భాష. ఇస్మాయిల్ మాసిరుద్దీన్. రఫీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్నేహానికి డబ్బు కాదు ముఖ్యం

- మంచి మనసు కష్టసుఖాల్లో నిలిచేవారు నిజమైన స్నేహితుడు
- స్నేహనికి అర్థం రక్త సంబంధం కాదు
- మనుషులను కలిపే అపురూపమైన అనుబంధం



**ఆగస్టు 02 సీ కే న్యూస్ చేగుంట** :స్నేహితుల కోసం క్యాలెండర్ లో ఒక రోజు, స్నేహితుల రోజు ఆగస్టులో మొదటి వారం కష్టాల్లో తోడుగా నిలిచే వారు
స్నేహితులు జీవితాన్ని అందంగా మార్చే తన మనస్సులో ఉంటాడు, స్నేహితుడు సంతోషంగా ఉన్నప్పుడు ఉన్నపుడు వచ్చిన వారు స్నేహితుడు కాదు, మన కష్ట సుఖాలలో బాధల్ని ఉంచుకుని ఎక్కువగా ఇష్టపడే వారు, మన బాధల్ని భరించే వారు స్నేహితుడు నిజమైన స్నేహని ఎప్పుడు దూషించొద్దు, స్నేహానికి అర్థం ప్రేమ అనురాగం ఆప్యాయత అలాంటి ప్రతి స్నేహితుడికి నాహృదయపూర్వక స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు,

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- అడికిచర్లలో ఘనంగా మహబూబ్ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం
- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి,అడికిచర్ల గ్రామ సర్పంచ్ మ్యాతరి యశోద ఆనందం



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి ( ఆగస్టు 02)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి అన్నారు.
పెద్దేముల్ మండల పరిధిలోని అడికిచర్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మహబూబ్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మ్యాతరి యశోద ఆనందం కలిసి నూతన గృహాన్ని ప్రారంభించి మహబూబ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో తట్టేపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, టీపీసీసీ మైనారిటీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ ఎం.డి.రియాజ్, ఉప సర్పంచ్ టి.ఎల్లప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు మహిపాల్, ఎం.డి. రుక్మోద్దీన్, గోపాల్ నాయక్, హమ్ము ఖురేషి, అంబోజి రతన్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొని మహబూబ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూకాంబిక దేవస్థానంకి విరాళం అందజేత.



**అనకాపల్లి, సికే న్యూస్ ఆగస్టు 02:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన, గవరపాలెం వెలసిన నూకాంబిక అమ్మవారికి దేవస్థానంలో ఆదివారం అనకాపల్లి మండలం, గాజువాక గ్రామానికి చెందిన శెట్టి అప్పారావు జ్ఞాపకార్థం శెట్లి మంగలక్ష్మి అమ్మవారికి 50 వేల 116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాస రావు,
కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల డెంటల్ క్లీనిక్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**
ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ శివసాయి నర్సింగ్ హోమ్ లో గద్వాల డెంటల్ క్లీనిక్ హాస్పిటల్స్ ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గద్వాల లిఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.
గద్వాల డెంటల్ క్లీనిక్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది .
ఎమ్మెల్యే గారికి, డాక్టర్ గారు శాలువా కప్పి పుష్పగుచ్ఛం జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు .
ఎమ్మెల్యే హాస్పిటల్ లో ఆపరేషన్ థియేటర్, వైద్య పరికరాలను పరిశీలించిన జరిగినది.
ఎమ్మెల్యే మాట్లాడుతూ.....
గద్వాల ప్రాంతంలో దినదిన అభివృద్ధి చెందుతుంది కొత్త టెక్నాలజీ ప్రజలు వివిధ రకాల ఆరోగ్య సమస్యల పైన హైదరాబాద్ కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సలు పొందేవారు. కానీ ఇప్పుడు గద్వాలలో అన్ని రకాల దంతాలు సంబంధించిన హాస్పిటల్, ప్రజలకు అందుబాటులో ఎన్ని రకాల సౌకర్యాలు లభిస్తున్నాయి అని తెలపారు.
భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం మీరు వ్యాపారం సంస్థ లో రావాలి గద్వాల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు సత్య రెడ్డి, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, రామలింగేశ్వర కాంమ్లే, చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గోవిందు, కురుమన్న, బంగి సుదర్శన్, రిజ్వాన్, ప్రవీణ్, నజీర్,నాగేంద్ర యాదవ్, ధర్మ నాయుడు, రంగారెడ్డి, గంట రమేష్,శంకర్, నాగ శంకర్, పరశురాముడు, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న 2000--2001 బ్యాచ్ విద్యార్థులు





- స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- 2000--2001 బ్యాచ్ విద్యార్థులతో సందడిగా అలుముకున్న తాండూర్ భవాని ఫంక్షన్ హాల్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి:**స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దేముల్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల 2000--2001 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం తాండూరు పట్టణంలోని భవాని ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు సుభాన్ రెడ్డి, గాలయ్య, ఆనంద్ కుమార్, హనుమంతు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...2000--2001 విద్యా సంవత్సరంలో పెద్దేముల్ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండి తాండూర్, బషీరాబాద్, కోట్ పల్లి మండలాలకు చెందిన అనేక మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో చదువుకుని నేడు ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఉపాధ్యాయులు, ఆర్మీ సిబ్బంది, ప్రైవేట్ ఉద్యోగులు, రైతులుగా సమాజంలో మంచి గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా గురువులను, పాఠశాలను, స్నేహితులను మరవకూడదని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ సన్మార్గంలో నడవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహితులతో ఆత్మీయంగా గడిపారు. ఒకరినొకరు పలకరించుకుని పాత అనుబంధాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరం.




**అచ్యుతాపురం,సికే న్యూస్** మండలం లోని సెజ్ కాలనీ, దిబ్బపాలెం గ్రామంలో కళ్యాణ మండపం వద్ద ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్, అనురాధ కంటి పరీక్ష కేంద్రం ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించడ మైనది. ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు, అనురాధ కంటి పరీక్ష కేంద్రం మేనేజ్మెంట్ ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గోంప వెంకట రావు, వైస్ చైర్మన్ ఎస్. అర్జున్, ట్రస్ట్ సభ్యులు లాలం శ్రీనివాస్ (వాసు), ఎల్. అనురాధ (ఆప్టిమెట్రిస్టు) అనురాధ కంటి పరీక్ష కేంద్రం, లెక్కల స్వామి నాయుడు పాల్గొన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 70 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు డ ఐ డ్రాప్స్ అందించడ మైనది. అలాగే 29 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వైద్య శిబిరంలో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు
డా. అరుణ, కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ లావణ్య, ఇతర వైద్య సిబ్బంది యూత్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు





**అనకాపల్లి, సికే న్యూస్** అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రింగ్ రోడ్డు జంక్షన్ నుండి లాంగ్ వాక్ నిర్వహించి, ఎన్టీఆర్ వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్లు బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాలకవర్గ సభ్యులు పంపిణీ చేశారు. సాయంత్రం సత్య లక్ష్మి గ్రాండ్ కల్యాణ మండపంలో మట్టూరు కళాకారులు చే సినీ హీరో డూప్స్ డాన్స్ ప్రోగ్రాం కార్యక్రమం ప్రేక్షకులు ఎంతగానో ఆకట్టుకుంది. ముందుగా స్నేహితులు దినోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టారు. అందరికీ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు గౌరవ అధ్యక్షులు పెంటకోట నర్సింగరావు, చైర్మన్ పిఎస్ అప్పారావు, అధ్యక్షులు బిఎస్ఎంకే జోగినాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి భర్నికాన శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.